(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 179 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 08-04 - 2026 పేజీలు : 6 Digital Edition




## విజయన్‌కు మోదీ గాడ్‌ఫాదర్

హైదరాబాద్, మార్చి 7 :

కేరళం సీఎం పినరాయి విజయన్‌కు ప్రధాని మోదీ గాడ్‌ఫాదర్ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే శబరిమల బంగారం చోరీ, బంగారం స్మగ్లింగ్ కేసుల నుంచి విజయన్‌ను ప్రధాని మోదీ రక్షిస్తున్నారని ఆరోపించారు. దేశం కోసం జీవితాలు, ఆస్తులను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని మాత్రం రకరకాల కేసులతో మోదీ ప్రభుత్వం వేధిస్తోందన్నారు.

# ఇరాన్‌ను నాశనం చేస్తా

-- 'హోర్ముజ్'ను తెరవాల్సిందే : ట్రంప్ హెచ్చరిక

-- ఖర్గ్ సహా ఇరాన్ వ్యాప్తంగా దాడులు ముమ్మరం

-- వంతెనలు, రైల్వే మార్గాలు, ఎయిర్‌పోర్టుపై దాడులు

-- తాజా దాడుల్లో 18మంది మృతి

-- మేమూ రెడీ : ఇరాన్

-- విద్యుత్ ప్లాంట్ల చుట్టూ మానవ హారాలు



టెహ్రాన్ : తమ డిమాండ్లను ఆమోదించకుండా పెడచెవిన పెట్టిన నేపథ్య ంలో ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో నాశనం చేస్తామని బెదిరించారు. "ఈ రాత్రికే మొత్తం నాగరికత అంతరిస్తుంది. తిరిగి దానిని ఎన్నటికీ పునరుద్ధరించలేం.టెహ్రాన్ : తమ డిమాండ్లను ఆమోదించకుండా పెడచెవిన పెట్టిన నేపథ్య ంలో ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో నాశనం చేస్తామని బెదిరించారు. "ఈ రాత్రికే మొత్తం నాగరికత అంతరిస్తుంది. తిరిగి దానిని ఎన్నటికీ పునరుద్ధరించలేం. అలా జరగాలని నేను కోరుకోవడం లేదు. కానీ బహుశా జరగవచ్చు." అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అంతకుమించి ఆయన వివరాలివ్వలేదు. కానీ, ఇరాన్ వంతెనలు, విద్యుత్ ప్లాంట్లు, ఇతర పౌర సదుపాయాలే ఇక తమ లక్ష్యాలుగా ఉంటాయని అమెరికా అధ్యక్షుడు ఇప్పటికే హెచ్చరించారు.వరుస దాడులు2లో

# ప్రశ్నించే గొంతులపై ప్రజాప్రభుత్వం నిర్బంధం




పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన 'పిరికిపంద చర్యలు'గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు. 2లో



## ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కు పరిమితం: హరీశ్ రావు

ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలవబోదని, సింగిల్ డిజిట్‌కు పరిమితమవుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పరిగి ఇండస్ట్రియల్ పార్క్ బాధితులను కలవడానికి బయలుదేరడంతో పోలీసులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు.2లో



## ఇరాన్‌కు దగ్గరవుతున్న పాక్...

## ఈ నెలలో అప్పు తీర్చాల్సిందేనన్న యూఏఈ

తీవ్ర అప్పుల భారంతో కుంగిపోతున్న పాకిస్థాన్ మరో పెను ఆర్థిక సంక్షోభం అంచున నిలిచింది. ఈ నెలలోనే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కు 3.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.29 వేల కోట్లు) భారీ రుణాన్ని తిరిగి చెల్లించాల్సి రావడమే ఇందుకు కారణం. 2లో

## కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో దేవుడికే తెలియాలి: రాజ్‌నాథ్ సింగ్




కోల్‌కతాను, పశ్చిమ బెంగాల్‌ను లక్ష్యంగా చేసుకుంటే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో పొరుగు దేశాలు భారత్‌పై దుస్సాహసానికి పాల్పడవద్దని కొన్ని రోజుల క్రితం ఆయన హెచ్చరించారు.

2లో

## హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల డ్రగ్స్ స్వాధీనం



హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుకున్నారు. చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, రూ.64.35 లక్షల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు.

ఈ ఆపరేషన్‌లో డ్రగ్స్‌తో పాటు రూ.50,000 నగదు, ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులు గతంలో ఉద్యోగాలు చేశారని, ఆ తర్వాత టైల్స్ వ్యాపారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ వ్యాపారంలో నష్టం రావడంతో ఆ తర్వాత డ్రగ్స్ వ్యాపారంలోకి వచ్చారని చెప్పారు.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కు పరిమితం: హరీశ్ రావు

ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలవబోదని, సింగిల్ డిజిట్‌కు పరిమితమవుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పరిగి ఇండస్ట్రియల్ పార్క్ బాధితులను కలవడానికి బయలుదేరడంతో పోలీసులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. శంషాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించిన పోలీసులు, ఆ తర్వాత వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని, తాను మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాదని వ్యాఖ్యానించారు. గత రెండున్నరేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సింగిల్ డిపాజిట్‌కు పరిమితమవుతుందని అన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నించకూడదని, ఆందోళనలు, ధర్నాలు నిర్వహించరాదని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, విచారణలు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు తమను అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే అరెస్టు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత తెలంగాణలో రామరాజ్యం లాంటి కేసీఆర్ రాజ్యం వస్తుందని అన్నారు.

## బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై కేటీఆర్ ఫైర్.. తమకు అరెస్టులు కొత్త కాదని వ్యాఖ్య!

పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన 'పిరికిపంద చర్యలు'గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు.

రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. "అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం" అని స్పష్టం చేశారు.

పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగిస్తున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఇరాన్‌కు దగ్గరవుతున్న పాక్... ఈ నెలలో అప్పు తీర్చాల్సిందేనన్న యూఏఈ



తీవ్ర అప్పుల భారంతో కుంగిపోతున్న పాకిస్థాన్ మరో పెను ఆర్థిక సంక్షోభం అంచున నిలిచింది. ఈ నెలలోనే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కు 3.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.29 వేల కోట్లు) భారీ రుణాన్ని తిరిగి చెల్లించాల్సి రావడమే ఇందుకు కారణం. ఇప్పటికే ఆ దేశ విదేశీ మారక నిల్వలు అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయిన తరుణంలో, ఈ చెల్లింపు పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను మరింత కుంగదీస్తుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయాన్ని పాక్ కేబినెట్ మంత్రి ఒకరు ధ్రువీకరించినట్లు పాకిస్థాన్‌కు చెందిన 'ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' పత్రిక వెల్లడించింది. గతంలో స్నేహపూర్వక దేశాల నుంచి రుణాలు పొంది, వాటిని 'రోలోవర్' (గడువు పొడిగింపు) చేయించుకుంటూ పాకిస్థాన్ నెట్టుకొచ్చేది. అయితే, ఈసారి రోలోవర్‌కు యూఏఈ నిరాకరించినట్లు తెలుస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో మారిన భౌగోళిక రాజకీయ సమీకరణాలే అబుదాబి కఠిన వైఖరికి కారణమని శ్రీలంకకు చెందిన 'గార్డియన్' పత్రిక తన కథనంలో విశ్లేషించింది. ప్రాంతీయ ఉద్రిక్తతల్లో పాకిస్థాన్ ఇరాన్‌కు దగ్గరగా ఉందనే భావన గల్ఫ్ దేశాలతో, ముఖ్యంగా యూఏఈతో సంబంధాలను క్లిష్టతరం చేసిందని పేర్కొంది. ఈ భారీ చెల్లింపు పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. విదేశీ మారక నిల్వలు మరింత పడిపోయి దిగుమతులకు చెల్లింపులు జరపడం, కరెన్సీ స్థిరత్వాన్ని కాపాడుకోవడం కష్టతరం కానుంది. ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) పర్యవేక్షణలో ఆర్థిక సంస్కరణలు చేపడుతున్న పాకిస్థాన్‌కు ఈ పరిణామం గట్టి ఎదురుదెబ్బేనని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. గతంలో పాకిస్థాన్‌కు యూఏఈ ఆర్థికంగా అండగా నిలిచింది. 2018లో 2 బిలియన్ డాలర్ల సాయం అందించగా, 2023లో మరో 1 బిలియన్ డాలర్ల కోసం పాక్ అభ్యర్థించింది. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. ఈ గండం నుంచి గట్టెక్కేందుకు పాక్ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. అప్పులో కొంత భాగాన్ని పెట్టుబడిగా మార్చుకునే అంశంపై చర్చలు జరుపుతున్నట్లు అధికారులు చెబుతున్నా, అవి ఎంతవరకు ఫలిస్తాయోనన్న అనిశ్చితి నెలకొంది. మొత్తంగా, ఈ సంక్షోభం పాక్ ఆర్థిక వ్యవస్థలోని దీర్ఘకాలిక బలహీనతలను (తక్కువ ఎగుమతులు, అధిక ద్రవ్యలోటు) మరోసారి బహిర్గతం చేసింది.

## విజయన్‌కు మోదీ గాడ్‌ఫాదర్

హైదరాబాద్, మార్చి 7 :

కేరళం సీఎం పినరాయి విజయన్‌కు ప్రధాని మోదీ గాడ్‌ఫాదర్ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే శబరిమల బంగారం చోరీ, బంగారం స్మగ్లింగ్ కేసుల నుంచి విజయన్‌ను ప్రధాని మోదీ రక్షిస్తున్నారని ఆరోపించారు. దేశం కోసం జీవితాలు, ఆస్తులను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని మాత్రం రకరకాల కేసులతో మోదీ ప్రభుత్వం వేధిస్తోందన్నారు. కేజ్రీవాల్ సహా అనేక మంది ప్రతిపక్ష నేతలపై ఈడీ కేసులు నమోదు చేసి అరెస్టు చేసిన మోదీ సర్కారు.. బంగారం చోరీ, స్మగ్లింగ్ కేసుల్లో విజయన్ జోలికి ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు. మోదీ, విజయన్ మధ్య ఉన్న అవగాహన వల్లే ఆయనపై కేసులు, అరెస్టులు లేవన్నారు. వారిద్దరి మధ్య ఉన్న బంధాన్ని అర్థం చేసుకున్న కేరళం ప్రజలు.. సరైన నిర్ణయం తీసుకుంటారని, ఈసారి రాష్ట్రంలో మార్పు తథ్యమని అన్నారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కోవలం, మావెలికర, పతానాపురం రోడ్‌షోల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. విజయన్ తనకు ఓ లేఖ రాసారని, అయితే అందులో తెలంగాణకు సంబంధించి 2014-23 మధ్య విషయాలను ప్రస్తావించారని తెలిపారు. ఆ కాలంలో విజయన్ సన్నిహిత మిత్రుడు కేసీఆర్.. తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తు చేశారు. విజయన్ లేఖలో పేర్కొన్నట్లుగా.. తప్పులు జరిగినందుకే తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను మార్చేశారని, ఇప్పుడు కేరళం ప్రజలు కూడా విజయన్‌ను మార్చేస్తారని వ్యాఖ్యానించారు. కేరళంలో పంచాయతీరాజ్ వ్యవస్థ విజయం సాధించిందని, అయితే ఈ ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కరుణాకరన్, ఊమెన్ చాందీదని అన్నారు. ఎక్కడైనా మంచి జరిగితే కచ్చితంగా అభినందిస్తామని, వైఫల్యాలను ఎత్తి చూపుతామని స్పష్టం చేశారు. తాను పినరాయి విజయన్ హయాంలోని వైఫల్యాలను ఎత్తి చూపానన్నారు. 120 నెలల విజయన్ పాలన కాలం.. వైఫల్యాలకు ప్రతీకగా నిలిచిందని ఆరోపించారు. ఇక ఆయన వైదొలిగే సమయం ఆసన్నమైందన్నారు.

### వృద్ధులు, చిన్నపిల్లలే కనిపిస్తున్నారు..

కేరళం ఎన్నికల్లో మూడింట రెండొంతుల మెజారిటీతో యూడీఎఫ్ గెలవబోతోందని, గెలిచిన తర్వాత ఊమెన్ చాందీ తరహా పాలనను అందిస్తామని చెప్పారు. కేరళంలో సరైన అవకాశాలు లేకపోవడం వల్లనే యువత.. ఉపాధి కోసం విదేశాలకు వెళ్లారని, ప్రస్తుతం వృద్ధులు, చిన్నపిల్లలే కనిపిస్తున్నారన్నాని, ఇది దురదృష్టకరమని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావంతులు, నైపుణ్యం ఉన్న యువత విదేశాలకు వెళ్లడం సరికాదని, వారు ఇక్కడికి తిరిగి వచ్చి ఉపాధి పొందేలా చూస్తామని తెలిపారు. తెలంగాణలో మాదిరిగానే అభివృద్ధి మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ నియామకాలు, స్వీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం వంటివి కేరళంలో అమలు చేస్తామన్నారు. తెలంగాణలో తాము 67 వేల ఉద్యోగాలు ఇచ్చామని, 25 లక్షల రైతు కుటుంబాలకు చెందిన రూ.20,670 కోట్ల రుణమాఫీ చేశామని, 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. "పినరాయి విజయన్‌తో పాటు కేరళ కమ్యూనిస్టు నాయకులను తెలంగాణకు ఆహ్వానిస్తున్నా.. వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు మేం చేస్తాం. తెలంగాణలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారు పరిశీలించవచ్చు" అని రేవంత్ సవాల్ విసిరారు. కేరళంలో ప్రచారం ముగించుకొని మంగళవారం రాత్రి తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

### మీ ప్రభుత్వం స్వచ్ఛమైనదే అయితే..

కేరళంలో పినరాయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం స్వచ్ఛమైనదే అయితే.. బంగారం స్మగ్లింగ్ కేసు ఇంకా అపరిష్కృతంగానే ఎందుకు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ కేసులో సీఎంవో ఉన్నతాధికారులు, కీలకమైన వ్యక్తులకు సంబంధాలున్నట్లుగా డాక్యుమెంట్లతో సహా నిరూపితమైందని పేర్కొన్నారు. శబరిమల అయ్యప్ప ఆలయం నుంచి 4.5 కిలోల బంగారం అక్రమ తరలింపు ఆరోపణలపై సీఎం విజయన్ ఎందుకు జవాబు చెప్పడం లేదని నిలదీశారు. కేరళం రాష్ట్రం ఇప్పటిదాకా సాధించిన విజయాలన్నీ యూడీఎఫ్ ప్రభుత్వాల పనితీరు ఫలితమేనన్నారు. గడిచిన పదేళ్ల ఎల్డీఎఫ్ ప్రభుత్వ హయాంలో ఏం చేశారన్నది కేరళ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సీఎంతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదంటూ కేరళ సీఎం పినరాయి విజయన్ రాసిన లేఖకు రేవంత్‌రెడ్డి ఈ మేరకు ప్రత్యుత్తరం రాశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి నీతి ఆయోగ్ ఎస్డీజీ సూచిక 2023-24ను విజయన్ ఉదహరిస్తున్నారని, అయితే అది పదేళ్ల బీఆర్ఎస్, బీజేపీ దుష్పరిపాలన చివరి దశ అని పేర్కొన్నారు. గడిచిన 28 నెలల ప్రజాప్రభుత్వ పనితీరు ఆధారంగా తమను అంచనా వేయాలని విజయన్‌కు సూచించారు. 2024-25లో తెలంగాణ జీఎస్డీపీ రూ.16.12 లక్షల కోట్లుగా నమోదైందని, ఇది 10.7 శాతం వృద్ధి రేటుతో జాతీయ సగటు 9.9 శాతం కంటే ఎక్కువ అని తెలిపారు. తెలంగాణ తలసరి ఆదాయం రూ.3.87 లక్షలకు చేరుకుందని, దేశంలోనే ముందు స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఆర్బీఐ హ్యాండ్‌బుక్ 2024-25 గణాంకాల ప్రకారం కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళం రాష్ట్రాలను తెలంగాణ అధిగమించిందని తెలిపారు.

2025 చివరి నాటికి తీవ్ర పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించిన మొదటి రాష్ట్రంగా కేరళం నిలవనున్నట్లు విజయన్ ట్వీట్ చేశారని సీఎం రేవంత్ తెలిపారు. కానీ, ఆయన తనకు రాసిన లేఖలో 64,006 కుటుంబాలు ఇప్పటికీ పథకాలను పొందుతున్నాయని పేర్కొన్నారని గుర్తు చేశారు. తమ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతతో ముందుకు వెళుతోందని తెలిపారు. హైదరాబాద్ సమీపంలోని ఫ్యూచర్ సిటీ, జహీరాబాద్‌లోని జాతీయ పారిశ్రామిక కారిడార్ వంటివి నిర్మించి ఒక దశాబ్దంలోనే రూ.1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడమే లక్ష్యంగా తాము ముందుకు వెళుతున్నట్లు వివరించారు. అలాగే కేరళంలో రాబోయే కొద్ది రోజుల్లో ఏర్పాటయ్యే కొత్త ప్రభుత్వం 'నవ కేరళం' దార్శనికతను అమలు చేస్తుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. కేరళం ప్రజలు త్వరలోనే ఈ మేరకు నిర్ణయం తీసుకుంటారని, జరగాల్సినది కూడా అదేనని అన్నారు.

## ఇరాన్‌ను నాశనం చేస్తా

టెహ్రాన్ : తమ డిమాండ్లను ఆమోదించకుండా పెడచెవిన పెట్టిన నేపథ్య ంలో ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో నాశనం చేస్తామని బెదిరించారు. "ఈ రాత్రికే మొత్తం నాగరికత అంతరిస్తుంది. తిరిగి దానిని ఎన్నటికీ పునరుద్ధరించలేం. అలా జరగాలని నేను కోరుకోవడం లేదు. కానీ బహుశా జరగవచ్చు." అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అంతకుమించి ఆయన వివరాలివ్వలేదు. కానీ, ఇరాన్ వంతెనలు, విద్యుత్ ప్లాంట్లు, ఇతర పౌర సదుపాయాలే ఇక తమ లక్ష్యాలుగా ఉంటాయని అమెరికా అధ్యక్షుడు ఇప్పటికే హెచ్చరించారు.

### వరుస దాడులు

కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని లేదా హార్ముజ్ జలసంధిని తెరవాలని లేదంటే ఇరాన్ వినాశనం తప్పదని అమెరికా అధ్యక్షుడు ఇచ్చిన గడువు ముగియడానికి కొద్దిగంటలే మిగిలివున్న వేళ మంగళవారం ఇరాన్ వ్యాప్తంగా పలు మౌలిక వసతులు, కీలక లక్ష్యాలపై దాడులు జరిగినట్లు వరుసగా వార్తలు అందుతున్నాయి. అలాగే ఇరాన్ ఇంధన నిల్వలకు అత్యంత కీలకమైన ఖర్గ్ ద్వీపంలోని పలు మిలటరీ లక్ష్యాలపై కూడా అమెరికా దాడులు జరిపింది. గుర్తు తెలియని అమెరికా సీనియర్ అధికారిని ఉటంకిస్తూ మంగళవారం యాక్సిస్ వార్తా సంస్థ ఈ వివరాలు వెల్లడించింది. అలాగే టెహ్రాన్‌కు దక్షిణంగా, ఇరాన్ నగరమైన క్వామ్స్‌కు సమీపంలో గల వంతెనపై కూడా దాడులు జరిగాయని ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్ తెలిపారు. కొద్ది నిమిషాల క్రితమే క్వామ్స్ కమ్యూనికేషన్ లైన్లకు సంబంధించిన వంతెనల్లో ఒక దానిపై దాడి జరిగిందని గవర్నర్ మోర్తెజా హైదరి తెలిపారు. అలాగే ఇరాన్‌లోని అల్బొరాజ్ ప్రావిన్స్‌లో జరిగిన వైమానిక దాడుల్లో 18మంది మరణించినట్లు ప్రభుత్వ మీడియా తెలిపింది. ఖొరామాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా కూడా దాడులు జరిగాయని ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపింది. మరిన్ని వివరాలు అందాల్సి వుందని పేర్కొంది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంతో సంబంధమున్న మిలటరీ స్థావరమైన పర్చిన్‌కు సమీపంలోని ప్రాంతాలపై, టెహ్రాన్‌కు నట్టనడిబొడ్డున గల కొన్ని పాయింట్లపై దాడులు జరిగాయి. క్రూయిజ్ క్షిపణి ఒక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుంటున్న వీడియో ఒకటి బాగా వైరల్ అయింది. టెహ్రాన్‌లోని యూదు ప్రార్థనా మందిరం ఒకటి ఈ దాడుల్లో పూర్తిగా ధ్వంసమైందని ఇరాన్ మెహర్ వార్తా సంస్థ తెలిపింది. ఇరాన్‌పై వరుసగా వైమానిక దాడులతో దండెత్తామని ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. అంతర్జాతీయ మధ్యవర్తుల నుంచి కాల్పుల విరమణకు ఎలాంటి ప్రతిపాదన అందలేదని ట్రంప్ ప్రకటించిన వెంటనే ఈ దాడులు ముమ్మరమయ్యాయి. కొద్దిసేపటి క్రితమే ఐడీఎఫ్ దాడులను ముగించిందని, టెహ్రాన్‌లోని తీవ్రవాద మౌలిక వసతులను నాశనం చేశామని ఇజ్రాయిల్ మిలటరీ తన అధికారిక టెలిగ్రామ్ చానెల్‌లో పేర్కొంది. ఇరాన్ వ్యాప్తంగా డజన్ల సంఖ్యలో మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుని విస్తారంగా దాడులు పూర్తి చేసినట్టు తెలిపింది. అయితే ఏ ఏ స్థావరాలు, ఇతరత్రా వివరాలను వెల్లడించలేదు. ఈ దాడులతో మరోసారి ముడిచమురు ధరలు భగ్గుమన్నాయి. రికార్డు స్థాయిలో బారెల్ ధర 116 డాలర్లకు చేరింది. ఇరాన్ యుద్ధం అమెరికా అగ్ర నాయకత్వాన్ని స్తంభింపజేసిందని ఇటలీ రక్షణ మంత్రి వ్యాఖ్యానించారు. కాగా యుద్ధాన్ని నిలుపు చేసేందుకు పాకిస్తాన్ చేస్తున సానుకూల ప్రయత్నాలు, కీలకమైన దశకు చేరుకున్నాయని పాకిస్తాన్‌లో ఇరాన్ రాయబారి రెజా అమిరి మొఘాదమ్ వ్యాఖ్యానించారు.

### డెడ్‌లైన్‌పై ట్రంప్ చర్చోపచర్చలు

ట్రంప్ విధించిన డెడ్‌లైన్ ఇంకొన్ని గంటల్లో ముగియబోతున్న తరుణంలో ట్రంప్ వ్యాఖ్యలపై ఐరాస చీఫ్ ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. మరోపక్క ఇరాన్‌కు విధించిన డెడ్‌లైన్‌ను ట్రంప్ పొడిగించే అవకాశాలు ఉన్నాయంటూ అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం పలు దేశాల మధ్య వర్తిత్వంతో అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు జరుగుతున్నం దున, డెడ్‌లైన్‌ను పొడిగించే ఛాన్స్‌లు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. హార్ముజ్ జలసంధిని తెరవడంతో పాటు శుద్ధి చేసిన యురేనియంను అప్పగించేందుకు ఇరాన్ అంగీకరిస్తేనే కాల్పుల విరమణకు ఓకే చెప్పాలని అమెరికాను సౌదీ అరేబియా, యూఏఈ పాలకులు ఒత్తిడి చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్ డెడ్‌లైన్‌పై తదుపరిగా ఏం చేయాలనే దానిపై తన ప్రభుత్వంలోని సన్నిహితులు, విశ్వసనీయులతో ట్రంప్ చర్చోపచర్చలు జరుపుతున్నట్టు సమాచారం. చివరకు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

### ధీటుగా బదులిచ్చిన ఇరాన్

ట్రంప్ బెదిరింపులకు ఇరాన్ ధీటుగా బదులిచ్చింది. తమ జోలికి వస్తే తడాఖా చూపుతామని స్పష్టంచేసింది. తమ వద్ద 15వేల క్షిపణులు, 45 వేల డ్రోన్లు సిద్ధంగా ఉన్నాయని ప్రకటించింది. దేశంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

### ప్రాణ త్యాగానికి కూడా సిద్ధమే!

అమెరికా గడువు సమీపిస్తున్న వేళ : ఇరాన్ అధ్యక్షుడుపెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనతో పాటు కోటి 40లక్షల మంది ఇరాన్ ప్రజలు అవసరమైతే ఈ యుద్ధంలో ప్రాణ త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. మాతృభూమి రక్షణ కోసం కావాలంటే స్వచ్ఛందంగా ప్రాణాలు ఇవ్వడానికి సంసిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో దేవుడికే తెలియాలి: రాజ్‌నాథ్ సింగ్

కోల్‌కతాను, పశ్చిమ బెంగాల్‌ను లక్ష్యంగా చేసుకుంటే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో పొరుగు దేశాలు భారత్‌పై దుస్సాహసానికి పాల్పడవద్దని కొన్ని రోజుల క్రితం ఆయన హెచ్చరించారు. దీనితో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు.

ఆయన వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బెంగాల్‌లో ఒక మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ, పాకిస్థాన్ రక్షణ మంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. 55 ఏళ్ల క్రితం ఏం జరిగిందో ఆ దేశం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు.

నాడు బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఆ సమయంలో పాకిస్థాన్ ఎన్నో పర్యావసనాలు ఎదుర్కొందని అన్నారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెంచే ప్రకటనలు చేయడం సరికాదని అన్నారు. బెంగాల్ లేదా కోల్‌కతాపై కన్నేస్తే పాకిస్థాన్ ఇంకెన్ని ముక్కలవుతుందోనని హెచ్చరించారు.

## తిర్లాపురం గ్రామంలో టీవీఎస్ ఎక్సెలను ఢీకొట్టిన కార్


చింతకాని ఏప్రిల్ 07
ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు



చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామానికి చెందిన మడిపల్లి నారాయణ అనే వ్యక్తి నాగలవంచ ప్రయాణం చేస్తుండగా బోనకల్లు నుండి స్పీడ్ గా వస్తున్న కార్ వాహనం టీవీఎస్ ఎక్సెల్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మడిపల్లి నారాయణ అనే వ్యక్తి కాళ్లు చేతులు బలంగా దెబ్బలు తగిలాయి. అక్కడున్న కొందరు స్థానికులు 108 ఫోన్ చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన డిపి నాయక్

బోనకల్ ఏప్రిల్ 07
ప్రజావేదిక ప్రతినిధి: సుమన్




ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం థీమ్ ఆరోగ్యం కోసం కలిసి, సైన్స్‌తో నిలబడండి" అంటే ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవడం, సైన్స్‌పై నమ్మకం పెంచుకోవడం, ప్రజలందరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలని బీపీ నాయక్ సందేశాన్ని ప్రజలకు ఇచ్చారు. మన రాష్ట్రం మరియు దేశం మరింత ఆరోగ్యవంతంగా మారాలని అందరికీ ఆరోగ్యం, ఆనందం, దీర్ఘాయుష్షు కలగాలని కోరుకుంటున్నాను ఆరోగ్యమే మహాభాగ్యం దాన్ని కాపాడుకోండి.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్.





-సపవత్ సరస్వతి రాందాస్ నాయక్.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 7.

బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతోసింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారు చాట్ల స్వరూపరాణి 24,500,నునవత్ ఛాన్మిత 18,500 చుంచు విజయలక్ష్మి 15,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుంచు మమతా, సాయికుమార్,వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనిషా,గుగులోత్ అనూష,గుగులోత్ భద్రు నాయక్,సపవత్ అనిత,గ్రామ నాయకులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,మాజీ ఎంపిటిసి కొత్తపల్లి సీతారాములు,గుగులోత్ మహేష్, గుగులోత్ స్వరూప రాణి,బానోత్ బిక్కు,బాల్య,వీరన్న,గుగులోత్ సీతారాములు,సపవత్ మంగ్య,యువకులు గుగులోత్ హరీష్,సపవత్ సంతోష్,సపవత్ వంశీ,సపవత్ సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామ లో నర్సరీలో ఉన్న మొక్కలకు పురుగుల మందు కొట్టించిన గ్రామ సర్పంచ్.....

చింతకాని ఏప్రిల్ 07 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు



చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో నర్సరీని సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మంగళవారం నాడు సందర్శించి, కలబంద, బహునా,పొగడ, ఉసిరి, కలబంద, మునగ, నిమ్మ,రేలా,వంటి వివిధ రకాల మొక్కలను తెగుళ్లు, కీటకాలు మరియు వ్యాధుల నుండి రక్షించేందుకు కోరోజెన్ పురుగుమందు హ్యాండ్ పంప్ సహాయంతో స్ప్రే చేయించారు. ఇవి రసాన్ని పీల్చే పురుగులు, ఆకులను తినే పురుగులను నివారించి మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి, పురుగుమందులను అవసరమైనంత మేరకే, సరైన పద్ధతిలో వాడటం వల్ల మొక్కలను సురక్షితంగా ఉంచుకోవటానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,మడిపల్లి సైదులు, మడిపల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ముఖ్యమంత్రి బట్టి పీపుల్స్ మార్ట్ పాదయాత్ర మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కల్లూరులో కేక్ కటింగ్

కల్లూరు ఏప్రిల్ 7 ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చు పాదయాత్ర మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కల్లూరులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలుతెలియజేశారు. ఈసందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కల్లూరు మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉప ముఖ్య మంత్రి బట్టి చేసిన పీపుల్స్ మార్ట్ పాదయాత్ర ప్రజలలో కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజలలో ఒక చైతన్యాన్ని నింపి, తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి ఒక మైలురాయిగా నిలిచింది అని కొనియాడారు. ఈ కార్యక్రమానీకి వేంసూర్ మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె ప్రసాద్ ఎలమారెడ్డి మరియు కల్లూరు మండలానికి చెందిన వెంకట్రామిరెడ్డి గోష్ వెంకటకృష్ణ విజయ దాస్, బాబురావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాతరపాడు గ్రామంలో నిరుపేద కుటుంబానికి సహాయం. డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో.

చింతకాని ఏప్రిల్ 07 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు



చింతకాని మండల పరిధిలో పాతర్లపాడు గ్రామానికి చెందిన జూపూడి తిరుపమ్మ వారి కుటుంబానికి ఒక రైస్ బ్యాగ్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా దస్తగిరి, సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య , ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ ,వ్యవసాయ కార్మిక శాఖ మండల సభ్యులు పంగ గోపయ్య ,మాజీ ఉప సర్పంచ్ చెరుకుపల్లి సుందరయ్య ,సీపీఎం నాయకులు గార్లపాటి రమేష్ ,గుర్రాల వెంకటేష్ ,ఉసికల గణేష్ , అబ్బురి దావీదు ,అరెంపేల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ముద్దనూరు సర్పంచ్

తల్లాడ, ఏప్రిల్ 7, ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి.





ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి బాటలు వేస్తున్న ముద్దనూరు గ్రామ సర్పంచ్ ఎర్రమల రామ మోహన్ రెడ్డి,


ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తండ్రి బాటలో తనయుడు

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలను రూపొందిస్తూ ప్రజా రంజక పాలన చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సర్పంచ్ అన్నారు, 99 రోజుల నా ప్రగతి ప్రణాళికలో యాక్షన్ ప్లాన్ ద్వారా ఇంటికి సంక్షేమ అందిస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తుంది ఇదే నిజమైన ప్రజా రంజక పాలన అన్నారు, వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా సమస్య పరిష్కారం శానిటేషన్ సమస్యలను ప్రజలను రెండు లక్షల రూపాయలతో రెండు బోర్లను రంగాపురం గ్రామంలో ఒకటి స్మశాన వాటిక లో మరొకటి ఏర్పాటు చేశామన్నారు. రోడ్లకు ఇరువైపులు ఉన్న పిచ్చి మొక్కలను డ్రైనేజీ లో పేరుకుపోయిన మురికిని జెసిబి సహాయంతో శుభ్రం శుభ్రం చేసామన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు నూతన స్తంభాలను ఏర్పాటు చేశారు, గతంలో తన తండ్రి వెంకటేశ్వర్ రెడ్డి ప్రజాసేవకే అంకితం అయ్యారని, ఆయన స్ఫూర్తితో గ్రామ అభివృద్ధి కృషి చేస్తున్నాను అన్నారు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉప సర్పంచ్ కంభంపాటి పద్మ, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా కాటేపల్లి రజిని కాంత్ కి అరుదైన పదవి

కల్లూరు, ఏప్రిల్ 7
ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి:







ఈరోజు ఖమ్మం లో జరిగిన జాతీయ రాష్ట్రీయ స్థాయి నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది తదుపరి, కేంద్ర, రాష్ట్రీయ నాయకుల ఆదేశాలతో గోపాలపురంలో ఎన్నికలు నిర్వహించినారు ఎన్నికల అధికారిగా రాష్ట్ర పి ఆర్ ఓ జనగామ తిరుపతి పరిశీలకులు గా మహబూ - బాబాద్ జిల్లా అధ్యక్షులు గుండాగాని ఉప్పలయ్య వ్యవహరించారు ఈ ఎన్నికలకు రాష్ట్ర అధ్యక్షులు టి వి పుల్లంరాజు , జోనల్ సెక్రటరీ ఇస్లావత్ నగేష్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల యువ నాయకులు ఎన్నో సేవా కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వాములకు సహాయ సహకారాలు అందించిన మహనీయుడు కాటేపల్లి రజనీకాంత్ కు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లాలోని నాయకులు,అయ్యప్ప స్వామి భక్త బృందం పాల్గొని జిల్లా కమిటీ పాలకమండలిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటాం జరిగింది కమిటీ మరియు పాలకమండలి కాటేపల్లి రజనీకాంత్ అధ్యక్షులు గా, లంకా అప్పలనాయుడు ఉపాధ్యక్షులుగా,కార్యదర్శిగా చిర్రా రవి,ఆళ్ల వెంకటేశ్వ -రరావు కోశాధికారి గా మరో 11 మంది సభ్యులను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి రజనీకాంత్ మాట్లాడుతూ నాకు పెద్ద బాధ్యత అప్పగించిన, కేంద్ర రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి అయ్యప్ప స్వామి దయవల్ల నాకు ఈ పదవి లభించినది నేను తూచా తప్పకుండా అందరికీ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ కార్యక్రమానికి వచ్చిన నాయకులకు కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బొప్పారం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన గ్రామ సర్పంచ్...



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆధ్వర్యంలో...

**చింతకాని ఏప్రిల్ 07ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.**

చింతకాని మండల పరిధిలో బొప్పారం గ్రామంలో మంగళవారం రోజు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొప్పారం గ్రామ సర్పంచ్ షేక్ రహమతుల్లా కొబ్బరికాయ కొట్టి పారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..తెలంగాణలో యాసంగి సీజన్ మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించేందుకు, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వేగంగా ప్రారంభిస్తోంది. క్వింటాలుకు ?2400 మద్దతు ధరతో ఎకరానికి 26 క్వింటాలతో పి ఏ సి ఎస్ కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయి. రైతులు దళారులను ఆశ్రయించకుండా ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకుసూచించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,చింతకాని సొసైటీ సీఈఓ శ్రీనివాస రావు, ఏఈఓ కార్తీక్, గ్రామ మాజీ సర్పంచ్,గ్రామ రైతులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆస్తుల జోలికొస్తే ఊరుకోం :ఎస్.డబ్ల్యూ.ఎఫ్ (సీఐటీయూ )



సూర్యాపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క కార్పొరేటీకరణ విధానాల వల్ల కార్మికులు చెమటోడ్చి నిర్మించుకున్న, సంపాదించుకున్న ఆర్టీసి ఆస్తులను ప్రభుత్వాలు ఏకపక్షంగా ఆక్రమించుకోవాలని చూస్తున్నాయని ఆర్టీసీ ఆస్తుల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదని "ఆర్టీసీ రక్షణ –కార్మికుల హక్కుల పరిరక్షణకై " మరో పోరాటం తప్పదని టి ఎస్ ఆర్ టి సి స్టాఫ్ ఉవర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సుధాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు

ఆర్టీసీ, ఆర్టీసీ ఆస్తులను కాపాడుకోవాలని, బస్ భవన్ ఏ బ్లాక్ పై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని , ఉమ్మడి ఆస్తులపై చేసిన నిర్ణయాన్ని కట్టుబడి పని చేయాలని, విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీలకు కేటాయించి నడిపించాలని,కార్మికుల బదిలీలు ,రీ క్యాటగిరైజేషన్ ఆపాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డిమాండ్ బ్యాడ్జీలు ధరించి నిరసన నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 ఏళ్ల చరిత్ర ఉన్న ఆర్టీసీ యొక్క ఆస్తులను వశపరచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని దీనిలో భాగంగానే బస్ భవన్ లోని ఏ బ్లాక్ ను ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గం అన్నారు. ఉమ్మడి ఆస్తులపై చేసిన నిర్ణయాలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం అనైతికమన్నారు. కార్మికులు చెమటోడ్చి నిర్మించుకున్న ఆర్టీసీ ఆస్తులపై ప్రభుత్వం కన్నుబడ్డదని ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీని కాపాడాల్సింది పోయి వాటి ఆస్తులను రక్షించాల్సిన ప్రభుత్వాలే బక్షకులుగా మారటం విడ్డూరమన్నారు. కార్మికులు అనేక కష్టనష్టాలను ఓర్చుకొని ప్రజలకు సేవలు అందిస్తున్నారని ప్రభుత్వాలు మాత్రం కార్మికుల పట్ల చిత్తశుద్ధి కనబరుస్తలేదన్నారు. విద్యుత్ బస్సులను బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి ఆర్టీసీ డిపోలను మూత వేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని విద్యుత్ బస్సుల పేరా కార్మికుల ఉద్యోగ భద్రతకే ముప్పు వాటిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల రే కేటగిరజేషన్ పేరా యాజమాన్యం ఒత్తిడి తెస్తుందని ఆర్థికపరమైన అంశాల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని నేడు కార్మికుల భవిష్యత్తుకు భరోసా లేని పరిస్థితి దాపురించిందని వాపోయారు. 10 సంవత్సరాల నుంచి ఒక్క పైసా వేతనం కూడా పెరగలేదని 2021,2025 వేతన సవరణలు ప్రభుత్వం గాలికి వదిలేసి ఆర్టీసీ ఆస్తులపై కన్నుమోపిందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కార్మిక సంఘాలన్నీ పిలిచి మాట్లాడి సంస్థ రక్షణ కార్మికుల హక్కుల పరిరక్షణకు,ప్రజా రవాణా ఆర్టీసీ బలోపేతంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మయ్య,ఉపాధ్యక్షులు యల్లయ్య,వెంకన్న,కే వి రావు,మల్లయ్య,భాస్కర్,యాకమ్మ, చైతన్య,అలివేలు, సరిత, ధనలక్ష్మి,రాజేశ్వరి, కౌసల్య, కవిత, కీర్తి,శృతి, తదితరులు పాల్గొన్నారు

## జలసాధన కమిటీ సభ్యుల అక్రమ అరెస్టులను ఖండించండి.

**–ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్లు.**



**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 7.**

ఏజెన్సీలో అక్రమ భూ అక్రమణాలను. సర్వే పనులను తక్షణమే నిలిపివేయాలి. మున్నేరు జలదోపిడికి వ్యతిరేకంగా జీ.వో నెంబర్ 98 కు వ్యతిరేకంగా పోరాడుతున్న గార్ల మండలం మున్నేరు జలసాధన కమిటీ సభ్యులను మంగళవారం ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటలకు ఇళ్ల దగ్గర ఉన్న జలసాధన కమిటీ నాయకులను రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బయ్యారం మండలానికి చెందిన అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు.అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వందల మంది పోలీసులను కాపలా పెట్టి గార్ల ఏజెన్సీ మండలంలో గిరిజనుల గిరిజనేతరుల భూములను అక్రమంగా దురాక్రమణ చేసుకొని ఇక్కడి భూములకు నీళ్లు ఇవ్వకుండా భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయకుండా అన్యాయంగా నీటిని దోపిడీ చేసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం శతవిధాల ప్రయత్నాలు కొనసాగిస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని విమర్శించారు.ఈ ప్రాంత ప్రజలు తమ భూములను కోల్పోవడమే గాక ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి గార్ల ఏజెన్సీ మండలం ఎడారిలా మార్చేందుకు కష్టపడుతున్నారని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం వాటికి స్వస్తి పలికి ఈ ప్రాంత భూములకు సాగునీరు అందించే చర్యలు తక్షణమే చేపట్టి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన ర్యాలీ




అనంతగిరి ఏప్రిల్ 7 ఉదయం

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అనంతగిరి ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఆరోగ్య సిబ్బంది మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

"ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో శుభ్రమైన పరిసరాలు, సమతుల్య ఆహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం, తల్లీ–శిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. సమయానికి టీకాలు తీసుకోవడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన తాగునీరు వినియోగించడం, పొగ త్రాగడం మరియు మద్యపానం నివారించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు నియమితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాయిలసింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులుకు ఘన సన్మానం



అనంతగిరి ఏప్రిల్ 7 ప్రజా వేదిక ప్రతినిధి

మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులును జీవనోపాధి కోసం బయటి ప్రాంతాలకు వెళ్ళిన వాయిలసింగవరం గ్రామానికి చెందిన గ్రామస్తులు ఘనంగా సన్మానించారు

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్ గా గ్రామానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు అలాంటి వ్యక్తి నేడుగ్రామానికి సర్పంచ్ గా ఎన్నిక కావడం హర్షనీయమని యువకుడు విద్యావంతుడు అయిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు నేతృత్వంలో గ్రామం మరింత అభివృద్ధి పథంలో పురోగమిస్తున్నదని ఆశాభావం వ్యక్తం చేశారుఇట్టి సన్మాన కార్యక్రమంలో తుంగం రాము శీలం సైదులు గ్రామపెద్దలు కొల్లు సుబ్బారావు దాములూరి మురళి బుర్రా సైదులు నంద్యాల వెంకటేశ్వర్లు తుంగం పెద వెంకటేశ్వర్లు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి



**అనంతగిరి ఏప్రిల్ 7 ప్రజా వేదిక ప్రతినిధి**

మండల పరిధిలోని సింగారం గ్రామంలోని బూత్ నెంబర్ 162లో బిజెపి పతాకాన్ని బిజెపి కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాలనారాయణ.ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్తకృషిచేయాలనిపిలుపునిచ్చారు. . దేశ అభివృద్ధి కోసం ప్రధాని నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ఆయన సూచించారు. గ్రామాల్లో బూత్ స్థాయిలో పార్టీ బలం పెంచడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. యువత ఎక్కువగా రాజకీయాల్లోకి రావాలని, దేశ సేవలో భాగస్వాములు కావాలని ప్రోత్సహించారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపబడింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విలువలు చిట్టిబాబు, కోదాడ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు దేవర్శెట్టి సత్యనారాయణ ,భూక్య అఖిల్ ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులైన మధుకర్ రెడ్డి సన్మానం.



**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 7.**

బయ్యారం మండలం లక్ష్మి నర్సింహపురం గ్రామానికి చెందిన సొసైటీ మాజీ చైర్మన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మూల మధుకర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఇటీవల నియమించారు.మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఆధ్వర్యంలో మధుకర్ రెడ్డినీ శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇటీవల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అధ్యక్షతన పీసీసీ పర్యవేక్షణ పూర్తిస్థాయిలో జిల్లా కమిటీని నియమించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు భూక్య ప్రవీణ్ నాయక్,సరస్వతి రాందాస్ నాయక్,లింగ్యా నాయక్,పార్వతి,పనుగోత్ వెంకన్న, సేవాలాల్,బాలకృష్ణ,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 84,000/- పోగొట్టుకొనగ ఫోను ద్వారా సైబర్ క్రైమ్ ద్వారా 8000 రికవరీ



నేలకొండపల్లి ఏప్రిల్ 7 ప్రజావేదిక న్యూస్

బోదులబండ గ్రామానికి చెందిన షేక్ కుతుబుద్దీన్ బాబా అను వ్యక్తి 16-09-2025 ఆన్లైన్లో 84,000/- పోగొట్టుకొనగ ఫోను ద్వారా సైబర్ క్రైమ్ నెంబర్ 1930 కి కాల్ చేసి పిటిషన్ నమోదు చేసి, నెలకొండపల్లి పోలీస్ వారిని సంప్రదించగా కేసు నమోదు చేసి పుట్ ఆన్ హోల్డ్ లో ఉన్న 8,000/- వేల రూపాయలను తిరిగి బాధితుడికి కోర్టు ద్వారా నెలకొండపల్లి ఎస్సై సంతోష్, బాధితుడికి అందించి సైబర్ వారియర్ పి సి నాగరాజును అభినందించనైంది, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హనుమంతరావు, పిసి రాజేష్, పాల్గొన్నారు.

## అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్ పంపిణీ.



నెలకొండపల్లి ఏప్రిల్ 7 ప్రజావేదిక న్యూస్

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గల ప్రభుత్వ హాస్పిటల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ల దివ్యమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ముందు ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనులైనా చేసుకోగలుగుతారని తెలియజేశారు. అభిమానుల సంఘం సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు 3 వేదికల మీద పండ్లు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల జాతీయ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు,రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోలె వెంకటేశ్వర్లు, అభిమానుల సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, రాయబారపు గురవయ్య, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.